RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 233 శుక్రవారం జూన్ 20 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# లక్షల్లో జీతం అయినా

## చేతివాటం చూపిస్తున్న ఆ ఎమ్మార్వో




స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం : వరంగల్ హనుమకొండ ఉమ్మడి జిల్లా హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో నాలా పర్మిషన్ కి 1 ఎకరానికి ఒక లక్ష రూపాయలు డబ్బులు డిమాండ్ ఏళ్ల పురం అనే గ్రామంలో చాపల చెరువు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉన్నది ఇట్టి భూమిని కూడా హసన్ పర్తి ఎమ్మార్వో చేపల చెరువు చుట్టు వుండే రైతులకు ఆ చెరువును రిజిస్ట్రేషన్ చేసిన ఘనత ఎమ్మార్వో ఎమ్మార్వో ఆఫీసులో ప్రతి పనికి ఒక రేటు స్లాట్ బుకింగ్ చేసుకున్న కూడా రిజిస్ట్రేషన్ల కోసం రోజులు తరబడి ఆ ఆఫీస్ చుట్టూ తిరగవలసి వస్తుంది ఆ ఆఫీసులో ఎమ్మార్వో డ్రైవర్ ధరణి కంప్యూటర్ ఆపరేటర్ వీళ్ళిద్దరూ రాజ్యమేలుతున్నారు వీళ్ళు చెప్పిందే వేదం వీళ్లదే ఆఫీసులో హవా నడుస్తుంది వీళ్ళు ప్రజల దగ్గర లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారు అవినీతి అడ్డగా మారిన హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్రోజు రోజుకు పెరుగుతున్న ఎమ్మార్వో అవినీతి అక్రమాలు. లంచగొండితనం భూ రికార్డులో అవకతవకలు, ఉన్నాయని అన్నదమ్ములకు రిజిస్ట్రేషన్ పత్రాలలో తప్పులు లేకుండా సృష్టించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెద్ద ఎత్తున గుసగుసలు ఎమ్మార్వో నుండి మొదలుపెడితే కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ చెప్పిందే వేదం సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలు తమ పనుల కోసం ఆఫీస్ కు వస్తే ఎమ్మార్వో నుండి మొదలు పెడితే, కంప్యూటర్ ఆపరేటర్, డ్రైవర్ వరకు లంచాలు ఇవ్వాల్సి వస్తుంది ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వెళ్ళినప్పుడు వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు ఎమ్మార్వో తమ అధికారాలను ఉపయోగించి అక్రమంగా డబ్బులు సంపాదించి కోట్లు గడిస్తున్నాడు ఇలా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రెచ్చిపోతున్న ఆ తహసీల్దార్ అతనికి అడ్డు చెప్పే వాళ్ళు లేరా, ఇంకా చెప్పకపోతే ఆగడాలు మితిమీరి అవినీతికి అడ్డగా మారిన ఆ ఆ తిమింగలాన్ని ఏం చేస్తారు అధికారులు. గతంలో నగర పరిధి మండలాల్లో అక్రమార్కులకు గట్టిగానే సహకరించినట్లు సమాచారం గతంలో తహసిల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో సదరు తహసీల్దార్ చేసిన తప్పులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు. పదుల సంఖ్యలో ఇప్పటికి అదే కార్యాలయం చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అవినీతి తిమింగలంగా మారిన అధికారి సదురు అధికారి ఎక్కడ విధులు నిర్వహించిన అందినా కాడికి దండుకొని




అక్రమాలకు పాల్పడుతున్నాడు తహసిల్దార్ పై ఏసిబి అధికారులు దృష్టి సారించాలని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు, తహసిల్దార్ నేరుగా మాట్లాడడు అతనికి మధ్యలో ఒక మధ్యవర్తిలతో సెటిల్మెంటు చేపిస్తాడు చేసినా ఆ అవినీతి తిమింగలం ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా మధ్యవర్తితో భేరసారాలు మరింత సమాచారంతో మీ ముందుకు మరో ఎపిసోడ్ (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

-హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎమ్మార్వో అవినీతి తిమింగలం

-భూముల రిజిస్ట్రేషన్ కోసం లంచం ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు లక్షల్లో డిమాండ్.

-ఆ ఆఫీసులో నాలా పర్మిషన్ కు ఎకరానికి లక్ష పైగా డబ్బుల డిమాండ్

-చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చిన రైతులకు చేతి వాటం చూపించడం.

-ఫ్యామిలీ సర్టిఫికెట్ లో పేర్లు సరిగా లేకపోయినా అక్కడ లంచం తోనే పని

-డబ్బులు ఇస్తేనే పాస్ బుక్ అన్నదమ్ములదైనా తల్లిదండ్రులైన కంప్యూటర్ ఆపరేటర్, ఆర్ ఐ, దగ్గర నుండి మొదలుపెడితే ఎమ్మార్వో దాకా దొరికినంత దోచుకోవడం.

-చనిపోయిన వ్యక్తులనే సాక్షాలుగా సంతకాలు కూడా పెట్టించడంలో ఎమ్మార్వో స్టైల్ వేరు పాస్ బుక్ లు తనిఖీ చేస్తే ఆ అవినీతి తిమింగలం బండారంతా బయటకు వస్తుంది

-సర్టిఫికెట్లు కోసం లబ్ధిదారుల పాట్లు, కార్యాలయం ముందు పడి కాపులు అక్కడ అటెండర్ నుండి కంప్యూటర్ ఆపరేటర్ వరకు ముడుపులు ముట్ట చెప్తేనే తప్ప లేకపోతే సర్టిఫికెట్లు కావు లబోదిబో మంటున్న సామాన్య ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది..



RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 472 శుక్రవారం 20 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## ఆటవీ అధికారులపై తిరగబడ్డ రైతులు

ఆసిఫాబాద్కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేసారంటూ రైతులు తిరగబడ్డారు. ఈ నేపధ్యంలో కాగజ్ నగర్ మండలం అంకుశపూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. వ్యవసాయ పనులు చేసుకుంటున్న శంకర్ అనే రైతుకు చెందిన ట్రాక్టర్లను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. రిజర్వు ఫారెస్టులో వ్యవసాయ పనులు చేయడంపై అటవీ శాఖ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేసారు. రైతు శంకర్ కు మద్దతుగా వచ్చిన గ్రామస్తులకు, అటవీశాఖ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. తన భూమికి సంబంధించి రెవెన్యూ పట్టా ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం పై రైతు శంకర్ ఆగ్రహం వ్యక్తం చేసాడు. మేము 60 ఏండ్ల నుండి భూమి సాగు చేస్తున్నామని.. మాకు రైతు బంధు కూడా పడుతుందని అప్పుడు మమ్మల్ని ఎవరు ఆడుకోలేదని ఇప్పుడు ఎందుకు ఇలా చేస్తున్నారని రైతుల ఆవేదన

## ఆరోపణలు నిరూపించండి

### రాజకీయాలనుంచి తప్పుకుంటా

సికింద్రాబాద్..కాళేశ్వరం కమిషన్ విషయంలో తనపై బురద చల్లడం సరికాదని,తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం లో అవినీతి జరిగిందనే అంశంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అప్పటి మంత్రివర్గ ఉప సంఘం లో తనతో పాటు మరో ముగ్గురు మంత్రులు కూడా ఉన్నారని వారికి అన్ని వాస్తవాలు తెలుసని అన్నారు.బనకచర్ల పై ఆనాడే తాను మాట్లాడానని ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ లో కొట్లదిందే తానని తెలిపారు.కాళేశ్వరం కమిషన్ విచారణ త్వరగా పూర్తి చేస్తారన్న నమ్మకం తమకు లేదని,రిపోర్ట్ ఇస్తారనేది కూడా లేదన్నారు.వెంటనే సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్ముంటే విచారణ ముగిసిన అనంతరం వచ్చే రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో భాజాపా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అవినీతి జరిగితే కూడా ఉపేక్షించేది లేదని అన్నారు. కాళేశ్వరం కేసీఆర్ నిర్మించింది కాదని జల యజ్ఞంలో భాగంగా ప్రాణహిత చేవెళ్లను రీడిజైన్ చేశారని అందులో 3 బ్యారేజీలు మాత్రమే కొత్తగా నిర్మించాలని వెల్లడించారు. ఈనెల 22 న 11 సంవత్సరాల భాజాప పాలనపై ఛాయాచిత్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ హాజరుకానున్నట్లు తెలిపారు.

## ప్రతి రైతుకు రైతు బంధు

షాద్ నగర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల కలలో ఆనందాలు కనిపిస్తున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నిజమైన ప్రతి రైతుకి రైతుబంధు అందుతుంది. గుట్టలకు, వెంచర్లకు మా ప్రభుత్వంలో రైతుబంధు ఉండదు. తప్పు చేసిన వారిని మా ప్రభుత్వం శిక్షిస్తుంది. తప్పు చేస్తే ఎంతటి నాయకుడికైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మా ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం చూపుతుందని అన్నారు.

## మల్కాజిగిరి ప్రజల సమస్యలను తీర్చే ప్రయత్నం చేసాను

సికింద్రాబాద్ఈటల రాజేందర్ గురువారం మీడియాతో మాట్లాడారు. 11 ఏళ్ల అభివృద్ధిపై దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, సమావేశాలు జరుగుతున్నాయి. మల్కాజ్గిరి దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం. 38.4 లక్షల ఓట్లు ఉన్నాయి. బీజేపీని 4 లక్షల మెజారిటీతో గెలిపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో పోలైన ఓట్లలో 65 % ఓట్లు వేసి గెలిపించారు. ప్రజలు విశ్వాసాన్ని, నమ్మకాన్ని నా మీద ఉంచారు నాకు ఉన్న అనుభవం పరిచయాలతో.. వారి నోట్లో నాలుకలాగా ఉన్నంతలో వారి ప్రేమను పొందే ప్రయత్నం చేశాను.. ఉన్నంతలో వారి సమస్యలను తీర్చే ప్రయత్నం చేశానని అన్నారు.
11 సంవత్సరాల మోడీ పాలన సంవత్సర కాలంగా నేను ప్రజల్లో గడిపిన కాలాన్ని ఎగ్జిబిషన్ రూపంలో చెప్పబోతున్నాము. ఉద్యమకాలంలో అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ గా, తొలి ఆర్థిక మంత్రిగా, కష్ట కాలంలో కరోనా మంత్రిగా పని చేసిన నామీద అపారమైన నమ్మకం ప్రజలకు ఉంది. అనేక ఉద్యమాలు చేసిన వాన్ని కాబట్టి మల్కాజిగిరిలో కూడా ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంలో నావంతుపాత్ర పోషించానని అన్నారు.

## ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ

జగిత్యాల టౌన్, జూన్ 19వర్షాకాలం దృష్ట్యా మురికి గుంతల్లో, నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్న దృష్ట్యా మున్సిపల్ పక్షాన దోమల నివారణకు చర్యలు చేపట్టామని జగిత్యాల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గంగిలి మహేశ్వర్ రెడ్డి చెప్పారు.వంద రోజుల ప్రణాళికలో భాగంగాగురువారం మున్సిపల్ పరిధిలోని 4,8,10,13,30 వార్డుల్లో డ్రైనేజి లు శుభ్రం చేసి,చెత్త, చేదారం తొలగించడమే కాకుండా ఇళ్లల్లో నీటి నిలువలు ఉండకుండదని ప్రజలకు సూచించారు.నీటి నిలువ ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేసి మందు పిచికారీ చేశారనీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, వెంకటరమణ,శ్రీకాంత్ జవాన్లు పాల్గొన్నారు.

# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం..

### 2047 కల్లా వికసిత్ భారత్..

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



జగిత్యాల/పెగడపెల్లి,పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు.గురువారంపెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పదే పదే వెళ్తున్నారని బిఆర్ఎస్ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడినప్పుడు ఇది ఫెడరల్ ప్రభుత్వం అని కేంద్రంతో సఖ్యతగా ఉండడం వల్లే గడిచిన ఏడాదిన్నర కాలంలో లక్ష యాభై వేల కోట్లు నిధులు తెలంగాణా అభివృద్ధికి తేగలిగామని కాంగ్రెస్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణా నుండి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్తున్న నిధులు గురించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి తెలంగాణా బడ్జెట్ లో డెబ్బై శాతానికి పైగా నిధులు ఒక్క హైదరాబాద్ మహానగరం నుండి మాత్రమే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడ్డ ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాలకు నిధుల కేటాయింపు చేయకూడదా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే సరిపోతుందని కెసిఆర్ చేసిన అప్పులను దాచిపెట్టిండని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకముందు ఒక భాద్యతయుతమైన ఎంపీగా పీసీసీ అధ్యక్షుడిగా ఉండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియదనడం సిగ్గుచేటన్నారు.అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 74 విమానాశ్రయాలు నిర్మిస్తే బిజెపి ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు 152, కాంగ్రెస్ హయాంలో 7 ఎయిమ్స్ ఉంటే బిజెపి పదకొండేళ్లలో వాటిని 22 కు పెంచిందని కాంగ్రెస్ హయాంలో జాతీయ రహదారులు 91,287 ఉంటే వాటిని 1,78,603 కు పెంచిందని రైల్వే మార్గం 22,048 ఉంటే 55,198 కిలోమీటర్ల మేర నిర్మించిందని, విద్యుత్ సౌకర్యం దేశవ్యాప్తంగా 40 శాతం ఉంటే ఇప్పుడు 95 శాతం కి పెరిగిందని పదకొండవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి వచ్చిందని దానిని 3వ స్థానంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షులు కోట మల్లేశం సీనియర్ నాయకులు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సమీక్షా సమావేశం నిర్వహించిన కార్యనిర్వాహణాధికారి

శ్రీశైలంభక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యాలయ భవనములోని సమావేశమందిరం నందు జరిగిన ఈ సమీక్షలో అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ మరింత భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి విభాగం కూడా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా ఇందుకు తనవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. నడవలేని వారు, దివ్యాంగుల సౌకర్యార్థం విరాళాల కేంద్రం వద్ద మరిన్ని చక్రాల కుర్చీలను అందుబాటులో ఉంచాలన్నారు. దర్శనానికై చక్రాల కుర్చీ ఏర్పాట్లను పొందాలనుకునేవారు ఆన్లైన్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఐ.టి.విభాగాన్ని ఆదేశించారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్సు నందు బేబి ఫీడింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు సదుపాయాన్ని భక్తులు వినియోగించుకునే విధంగా భక్తులలో అవగాహన కలిగించాలన్నారు. క్యూకాంప్లెక్సు సిబ్బంది ఈ విషయమై తగు శ్రద్ధను కనబర్చాలన్నారు.క్యూకాంప్లెక్సులో వేచివున్న భక్తులకు కాలాతీతం కాకుండా నిరంతరం అల్పాహారం, మంచినీటిని అందిస్తుండాలన్నారు. క్యూకాంప్లెక్సు మరియు క్యూలైన్ల వద్ద తగినంత స్థాయిలో శివసేవకులను, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ విషయములో నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాలలో వినియోగించుకునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేయబడిన అత్యవసర గేట్లు ( ఎమర్జెన్సీ గేట్లు) సజావుగా పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్సులోని మరియు క్యూలైన్లలోని మంచినీటి కుళాయిలు మరియు వాష్ బేషన్లు అన్ని కూడా వినియోగానికి అందుబాటులో ఉండాలన్నారు. అన్ని వాటర్ పాయింట్లకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్యూకాంప్లెక్సులోని అన్ని శౌచాలయాలలో శుభ్రత నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వీటిని శుభ్రపరిచేవిధంగా అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాదాల వితరణ కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు. అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. అన్నప్రసాదవితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు.ముఖ్యంగా అన్నప్రసాదవితరణ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతి హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.అన్నప్రసాదవితరణలో కూడా శివసేవకుల సేవలను విరివిగా వినియోగించుకోవాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు.ఈ విషయమై శివసేవలకు కూడా అవగాహన కల్పించాలన్నారు.

# బ్లాక్‌బాక్స్‌ల విశ్లేషణపై ఏఏఐబీ తుది నిర్ణయం

ఢిల్లీ: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా 'ఏఐ171' విమానం బ్లాక్ బాక్స్‌లను సమాచార విశ్లేషణ కోసం ఎక్కడికి పంపాలనే దానిపై 'ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో' (ఏఏఐబీ)దే తుది నిర్ణయమని కేంద్రం స్పష్టం చేసింది. జూన్ 12న కూలిన ఏఐ171 విమానంలో రెండు బ్లాక్ బాక్సులు ఉన్నాయని పౌర విమానయాన శాఖ తెలిపింది. జూన్ 13న అహ్మదాబాద్‌లోని సంఘటనా స్థలంలో విమానానికి సంబంధించిన డిజిటల్ ఫ్లైట్ డాటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్?), కాక్ పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్) లభ్యమయ్యాయని పేర్కొంది. జూన్ 16న మరో సెట్ బ్లాక్ బాక్స్ దొరికిందని వెల్లడించింది. సంబంధిత సంస్థలు, స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకుంటూ విమాన ప్రమాద ఘటనపై ఏఏఐబీ దర్యాప్తును ముందుకు తీసుకెళ్తోందని పౌర విమానయాన శాఖ తెలిపింది.సంఘటనా స్థలం నుంచి విమానంలోని కీలక సామగ్రి రికవరీ పనులు, సైట్ డాక్యుమెంటేషన్, సాక్ష్యాల సేకరణ పూర్తయిందని పేర్కొంది. తదుపరి దశ విశ్లేషణ కొనసాగుతోందని వెల్లడించింది. ఏఐ171 విమానానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌లను సమాచార విశ్లేషణ కోసం విదేశాలకు పంపనున్నారంటూ పలు మీడియాల్లో ఇటీవలే కథనాలు వచ్చాయి. దీంతో ఈవిషయంపై క్లారిటీ ఇచ్చేందుకు గురువారం రోజు పౌర విమానయాన శాఖ ప్రకటన విడుదల చేసింది.

'ఏఐ171'ను మేం బాగా నిర్వహించాం : ఎయిరిండియా

అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా ఏఐ171 'బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్' విమానంపై ఎయిరిండియా కీలక ప్రకటన విడుదల చేసింది. ఆ విమానాన్ని తాము చాలా బాగా నిర్వహించామని స్పష్టంచేసింది. చివరిసారిగా దానికి 2023 జూన్‌లో పూర్తిస్థాయి తనిఖీలు చేయించామని వెల్లడించింది. తదుపరి తనిఖీలను ఈ ఏడాది డిసెంబరులో షెడ్యూల్ చేశామన్నారు. ఈ విషయాన్ని ఎయిర్? ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ గురువారం తెలిపారు. ప్రమాదానికి గురైన విమానంలోని కుడి ఇంజన్‌కు ఈ ఏడాది మార్చిలోనే పూర్తిస్థాయి మరమ్మతులు జరిగాయని, ఎడమ ఇంజన్‌కు ఏప్రిల్‌లోనే తనిఖీలు చేయించామన్నారు. విమానంలోని రెండు ఇంజన్లను ఎప్పటికప్పుడు చెక్ చేయించామని, విమానం బయలుదేరే వరకు వాటిలో ఎలాంటి సమస్యా తలెత్తలేదని ఆయన స్పష్టం చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి గల కారణాన్ని తెలుసుకునేందుకు యావత్ విమానయాన పరిశ్రమతో పాటు తాము కూడా అధికారిక దర్యాప్తు నివేదిక కోసం ఎదురు చూస్తున్నామన్నారు.విశ్వాసాన్ని పెంచే చర్యల్లో భాగంగానే తమ వద్దనున్న బోయింగ్ 787, 777 విమానాలు బయలుదేరే ముందు భద్రతా తనిఖీలు చేస్తున్నామని క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. ఈ అదనపు తనిఖీల వల్లే ఎయిరిండియా విమాన సర్వీసుల వేళలపై ప్రభావం పడుతోందని, ఈ కారణంతోనే జూన్ 20 నుంచి జులై రెండో వారం వరకు అంతర్జాతీయ విమాన సర్వీసులను 15 శాతం మేర తగ్గిస్తామన్నారు. అయితే ఈ సునిశిత తనిఖీల వల్ల ఎయిర్? ఇండియాకు బ్యాకప్‌లో మరిన్ని విమానాలు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. ప్రస్తుతానికి దీనివల్ల విమాన సర్వీసుల్లో ఏర్పడుతున్న జాప్యానికి క్షమాపణలు చెప్పారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో చనిపోయిన ప్రయాణికుల కుటుంబాలకు తమకు వీలైనంత మేర సహాయాన్ని అందిస్తామని ఆయన వెల్లడించారు.

# నాగులపల్లి ప్రభుత్వ పాఠశాలకు దాతల దాతృత్వం





సదాశివపేట జూన్ 19// మనప్రజా ప్రతినిధి:ఈ రోజు ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, రాత సామగ్రి ఇవ్వగా , నాగులపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి అంజు బాయ్ డిజిటల్ బోధనకు స్మార్ట్ టీవీ నిబహుకరించారు. ,గ్రామ యువ కాంగ్రెస్ నాయకులు శివనందం విద్యార్థులకు వారి తండ్రి నాగులపల్లి శంకరయ్య గౌడ్ జ్ఞాపకార్థం 45 విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్ లు అందించారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ దాతల సేవలు అమోఘం అయినవి అని, పాఠశాల విద్యార్థుల సంఖ్య నాగులపల్లి పాఠశాల పెరగటంకు కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ , ఉపాధ్యాయడు ప్రవీణ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సుధాకర్ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.శ్రీనివాసు ,డా.సంతోషమ్మ ,మాజీ ఎంపీటీసీ రాజు పద్మారావు,జగన్,సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాలుగొన్నారు

# పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు





మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖాన, అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ స్కూల్ కి మల్యాల సోదరుల దాతృత్వం




మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం, చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్, పాఠశాలలో మల్యాల వాసవి వెంకటేష్ గుప్తా,పెళ్లిరోజు సందర్భంగా యాభై కుర్చీలు, స్థానిక గవర్నమెంట్ పాఠశాలకు అందజేశారు.ఈ కార్యక్రమం కత్తుల భాస్కర్ రెడ్డిఆధ్వర్యంలో,చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య,అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి,మాట్లాడుతూ పాఠశాలకు యాభై కుర్చీలు,అందజేసినందుకు పాఠశాల తరఫున ఉపాధ్యాయుల తరఫున, గ్రామం తరఫున విద్యార్థుల తరఫున, శుభాకాంక్షలు తెలిపి ధన్యవాదాలు తెలియజేశారు. మల్యాల వారి సేవలు అభినందనీయమని గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.మల్యాల శరణ్య,మాట్లాడుతూ మా కుటుంబం గ్రామ అభివృద్ధి కోసం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అలాగే నేను కుడా మా గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి,రచ్చ కిష్టయ్య,మాట్లాడుతూ, స్కూల్ అభివృద్ధికి ముందుకు వచ్చిన మల్యాల కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, ఉపాధ్యాయులు, మల్యాల భద్రయ్య మాణిక్య, వేణుమోహన్ పుష్పలత, లావణ్య మల్లికార్జున్, శరణ్య భరత్ కుమార్, గ్రామస్తులు, విద్యార్థులు, గ్రామ యువకులు, తదితరులు,పాల్గొన్నారు.

**మల్యాల వాసవి వెంకటేష్ గుప్తా, పెళ్లిరోజు సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, పాఠశాలకు యాభై కుర్చీలు అందజేశారు**

**మల్యాల వారి సేవలు అభినందనీయం పాఠశాలకు యాభై కుర్చీలు అందజేసినందుకు కత్తుల భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.**

# ఆర్ టీ ఓ ఆఫీస్ కౌంటర్ వద్ద బారులు తీరిన ప్రజలు




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ లో గల రోడ్డు రవాణా కార్యాలయం నందు వాహన రిజిస్ట్రేషన్ కాని, లైసెన్స్ ల కొరకు ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. నారాయణాఖేడ్ చుట్టుపక్కల నుండి వచ్చే ప్రజలు పొద్దున వస్తే సాయంత్రం వేళ వరకు గాని గమ్యానికి చేరుకోవడం చాలా కష్టంగా మారింది. జహీరాబాద్ మరియు నారాయణఖేడ్ లకు కలిపి ఒకే కార్యాలయం ఉండడం చేత కాస్త కష్టంగా మారింది కాబట్టి రిజిస్ట్రేషన్ కౌంటర్ లు పెంచి పనుల వేగం పెంచితే బాగుంటుంది మరియు సీనియర్ సిటిజెన్ లకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసి, కార్యాలయానికి వచ్చిన ప్రజలకు తగిన సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్, ఆధ్వర్యంలో స్థానిక వీరభద్ర గార్డెన్ లో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది డెబ్బయ్ ఐదు, సంవత్సరాలు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ గురించి అదేవిధంగా పదకొండు సంవత్సరాలు మోడీ పరిపాలన గురించి వివరించడం జరిగింది డెబ్బయ్ ఐదు,

**-ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి పథంలోకి దూసుకొని వెలుతుంది**

**-భువనగారి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**



సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు దేశాన్ని విచ్ఛిన్నం చేసి వారి ఓటు బ్యాంకుకు మరియు రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం జరిగింది నరేంద్ర మోడీ పదకొండు, సంవత్సరాల పరిపాలనలో దేశం ఎంతో పురోగతిని సాధించింది ప్రపంచ దేశాలు కూడా ఈరోజు భారతదేశాన్ని సాన్నిహిత్యం,కోరుకోవడం జరుగుతుంది ఒకప్పుడు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న స్థాయి నుంచి ఈరోజు విదేశాలకు అన్ని రకాల వస్తువులను ఎగుమతి చేసే స్థాయికి భారతదేశం ఎదిగి ఉన్నదని అదేవిధంగా ఆర్థిక రంగంలో రక్షణ రంగంలో పేదరిక నిర్మూలన విషయంలో నరేంద్ర మోడీ ఎన్నో సంస్కరణలు తేవడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుంచి భారతదేశంలో ఉన్న పరిష్కారం గాని సమస్యలను పరిష్కరించిన ఘనత మోడీ గారిది మూడు వందల డెబ్బయ్ ఆర్టికల్ గాని,అదేవిధంగా అయోధ్య రామ మందిరం గాని, అదేవిధంగా త్రిబుల్ తలాక్,అనే సున్నితమైన అంశాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు దావీయకుండా ప్రజల సంక్షేమం కొరకు ప్రజల మేలుకొరకు ఈ అంశాలను పరిష్కరించిన ఘనత నరేంద్ర మోడీ ది అదేవిధంగా దేశ రక్షణ విషయంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశ సంస్కృతి దేశ భద్రత దేశంలో ఉన్న ప్రతి పౌరుని యొక్క తలసరి ఆదాయం పెంచే విధంగా ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి,జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కూరెల్ల రాజు, పోతుగంటి రామదాసు, ముచ్చంతుల సిద్ధారెడ్డి, ముష్కర్ నరసింహులు, కాశెట్టి పాండు, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజ్, బొమ్మ గోని లింగం గౌడ్, దూల్మిట్ట మండల అధ్యక్షులు కోడం యాదగిరి, నాయకులు దండ్యాల బిక్షపతి రెడ్డి, ఎండి షాదుల్లా, మాచర్ల ప్రవీణ్ గౌడ్, ఉత్తం భానుచందర్ గౌడ్, పొన్నబోయిన అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:కృషి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలి ఏదులాపురం చెరువు హద్దులు నిర్ధారించి కబ్జాకు గురికాకుండా కాపాడాలి ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని పరిశీలించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను పరిశీలించి నేరుగా దరఖాస్తులను తీసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి రెవెన్యూ సదస్సు లో భూ సమస్యలపై వచ్చే దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పాస్ బుక్ ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సర్వేయర్ ద్వారా పకడ్బందీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఏదులాపురం చెరువు కబ్జాపై ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సర్వే చేసి కబ్జా కాకుండా ఏదులాపురం చెరువు హద్దులు ఏర్పాటు చేయాలని, చెరువు ప్రక్కన వాక్ వే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం చెరువు, మిషన్ భగీరథ ఇన్ టేక్ వెల్ కం పంప్ హౌస్ ను పరిశీలించారు. రాబోయే 10 నుంచి 20 సంవత్సరాల కాలానికి ఉపయోగపడేలా చెరువు పరిసర ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. చెరువు పరిసరాల్లో మొక్కలను నాటి మంచి నీడ నిచ్చే విధంగా చెట్లను పెంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# చేయూతనందించిన హైదరాబాద్ ఫ్రెండ్స్ హెల్పింగ్ హాండ్స్




-ఆకునూరు ఎంపీపీఎస్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

మనప్రజాప్రతినిధి. //దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం చేర్యాల మండలంలోని ఆకునూరు,గ్రామంలోని స్థానిక పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అయిలయ్య, అన్నారు. ఆకునూరు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ విద్యార్థులకు 380 నోట్ బుక్స్,(ఫెండ్స్ హెల్పింగ్ హాండ్స్ వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. దాతలు ఇస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అర్హతల గలిగిన ఉపాధ్యాయులచే చక్కటి విద్యా బోధన పొందుతారని అన్నారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని నోట్ బూక్స్ అందజేసిన (ఫెండ్స్ హెల్పింగ్ హాండ్స్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ తోళ్ల రాజేశ్వరి, ఏపీసి సభ్యులు అందే అశోక్, (ఫెండ్స్ హెల్పింగ్ అండ్ అసోసియేషన్ అధ్యక్షులు అవధూత ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు స్వర్గం జగన్మోహన్,విద్యార్థులు పాల్గొన్నారు

# నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శించిన కేంద్ర బృందం





నంగునూరు జూన్ 19 మనప్రజాప్రతినిధి:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆయిల్ పామ్ తోటను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందర్శించింది.అనంతరం నర్మెట్ట లో ఫ్యాక్టరీలో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర బృందం పరిశీలించి పనుల పురోగతి తెలుసుకున్నారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అత్యంత ఆధునిక టెక్నాలజీ తో నిర్మిస్తున్నారని,రైతులకి ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ ఫ్యాక్టరీ భారత్ దేశంలోనే అత్యంత పెద్దధని ఫ్యాక్టరీ నిర్మాణం అద్భుతంగా ఉందని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ మినిస్ట్రి అసిస్టెంట్ కమిషనర్ (ఆయిల్ పామ్) కృష్ణకాంత్ దుబ్బే, ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,డిహెచ్ఓ సువర్ణ, ఆయిల్ ఫెడ్ డిస్ట్రిక్ట్ మెనేజర్ భాస్కర్ రెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :పాఠశాలల విద్యార్థులకే కాకుండా జూనియర్ కళాశాలల విద్యార్థులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నది. కొండపాక మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు వితరణ కార్యక్రమం కళాశాల గ్రంథ పాలకులు హిమబిందు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ హరిప్రసాద్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం కాలేజ్ ప్రిన్సిపాల్ హరిప్రసాద్ నాయుడు మాట్లాడుతూ... ప్రభుత్వ







కళాశాలలో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలో కంటే ప్రభుత్వ కళాశాలలో వస్తున్న మెరుగైన ఫలితాలను వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో నమోదయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలలో మెరుగైన నాణ్యత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, విద్యార్థులకు అర్థమయ్యే దిశగా కొత్త బోధన పద్ధతులను అమలు చేస్తున్నమన్నారు. ప్రభుత్వ కళాశాలలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని దీనికి ఫలితంగా ఇటీవల వచ్చిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లాల్లో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు ఉత్తీర్ణ సాధించాలన్నారు. ప్రవేట్ కంటే ప్రభుత్వ కాలేజీలో ఎటువంటి ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందన్నారు. ప్రభుత్వ కాలేజీలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య ఉచితంగా అందించడంతోపాటు వారికి అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ప్రభుత్వ ప్రభుత్వ కళాశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకునే విధంగా తల్లిదండ్రుల వారి పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ కళాశాలలో చేర్చాలని, అనవసరంగా ప్రవేట్ కళాశాలలో చేర్చి డబ్బు వృధా చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శశిధర్ రెడ్డి, రాములు, శ్రీ లీల, గాదె వెంకన్న, సత్యనారాయణ, అనిత, మహేందర్, పద్మ, తిరుపతి, గీత, సుజాత తోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదినవేడుకలు ఘనంగా



మనప్రజాప్రతినిధి //చేర్యాల, జనగామ:జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఆదేశాల మేరకు ఈరోజు చేర్యాల, మద్దూరు,కొమురవెల్లి, దూల్మిట్ట,మండలాల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ,జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం,కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొమ్ము రవి మాట్లాడుతూ.. దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయని కులం పేరిట మతం పేరిట చిచ్చు పెడుతున్నాయని, రాజ్యాంగాన్ని అపహస్యం పాలు చేస్తున్నారని, అదేవిధంగా దేశ సంపదను విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెడుతున్నారని విమర్శించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టారని దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ లాంటి వారు ఎంతో అవసరమని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసి ఈ దేశాన్ని కాపాడుకుంటుందని త్యాగాల మయమైన ఈ కుటుంబాన్ని ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. రాహుల్ గాంధీ లాంటి నిస్వార్థపరులైన వారు ఈ దేశాన్ని ఏలితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయం అని స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి, మంచాల చిరంజీవులు,ముస్త్యాల యాదగిరి, జహురుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



మనప్రజాప్రతినిధి//చేగుంట జూన్ 19:చేగుంట పట్టణ కేంద్రం లో గల గాంధీ చౌరస్తా దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాముద్దీన్, ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్, చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిద్ధం శశికాంత్, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, వడియారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, బుక్స్ పెన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ,ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసింది గాంధీ కుటుంబం అని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర నిర్వహించిన నాయకుడు అని అన్నారు. రాహుల్ గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆశ భావం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో భారత దేశ ప్రధాని రాహుల్ గాంధీ అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి,మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్, ముజామిల్, స్టాలిన్ నర్సులు, ఫకీర్ నాయక్, పుర్ర ఆగం,నదీమ్, నవీన్ నాయక్, జైల్ సింగ్ నాయక్, బాస రాజు , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు..






మనప్రజాప్రతినిది//ఖమ్మం జిల్లా:ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మంట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకారించాలి: ట్రాఫిక్ ఏసీపీ నగరంలోని పలు కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో.. కిలోమీటర్ల మేర... ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు.నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్థానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.

# కలెక్టర్ కలిసిన కాంగ్రెస్ శ్రేణులు





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా :ఇటీవల మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరీ గారు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈ రోజు అంతాయిపల్లి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు,వారితో పాటు డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి,ఉప్పల్,కుకట్ పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు మందుముల పరమేశ్వర్ రెడ్డి ,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# డి.ఈ.ఓ కు వినతిపత్రం



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో గురువారం రోజు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి పర్యటనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనంకార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా విద్యాశాఖ ప్రధాన అధికారి సామినేని సత్యనారాయణ కి వినతిపత్రంలో అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మధ్యాహ్నం భోజనం వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర కొరగా మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్నం భోజన కార్మికులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని దీనిని తక్షణమే నిలుపుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచి కార్మికులకు నెలకు పదివేల రూపాయల వేతనం అమలు చేయాలని ఈ సందర్భంగా రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత ప్రభుత్వం 2023 అక్టోబర్ రెండో తేదీ నుంచి సీఎం పోషకాహార పథకాన్ని అమలు చేసిందని దానికి సంబంధించినటువంటి ఇప్పటివరకు దానికి సంబంధించిన బడ్జెట్ విడుదల కాలేదని దీని మూలంగా చాలామంది వంట కార్మికులు వేలాది రూపాయలు నష్టపోయారని తక్షణమే వారికి పెండింగ్లో ఉన్నటువంటి సీఎం పోషకాహార పథకాన్ని రావాల్సిన నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత సంవత్సరం రావాల్సిన కోడిగుడ్ల బిల్లులు 9 ,10 తరగతిలో మెనూ చార్జీలు తక్షణమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఒకటి నుంచి 8 తరగతి వరకు మెనూ చార్జీలను తక్షణమే ఇవ్వాలని కోరారు. అలాగే గత విద్యా సంవత్సరం నుంచి వంట పాత్రలు మంజూరయ్యాయని చెప్పారని ఇప్పటివరకు ఈ జిల్లాలో వంట పాత్రలు అందజేయలేదని తక్షణమే వంట పాత్రలు గ్యాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో తో మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేష్ రావు . కాంప్లెక్స్ హెచ్ఎం శైలజ కుమారి ,.ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెరగారపు రామారావు ,మధ్యాహ్నం భోజనం కార్మికులు కర్లపూడి లక్ష్మి,. తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి. వల్లెపు కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్వో కీ వినతిపత్రం



-చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు అన్నీ పంపిణీ చేయాలని ఎమ్మార్వో కీ వినతిపత్రం అందజేసిన సీపీఎం పార్టీ.

పాములపాడు జూన్ 19 ( ప్రజాప్రతినిధి ):-పాములపాడు మండలం కేంద్రం లోని ఎమ్మార్వో మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాములపాడు ఈ సందర్భంగా మండలం ఎమ్మార్వో సుభద్రమ్మ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇంటింటికి వచ్చి రేషన్ ఇచ్చేవారు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డీలర్ల ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినా రేషన్ షాపులలో బియ్యము చక్కెర తప్ప మిగతా ఏ వస్తువులు కూడా ప్రజలకు అందడం లేదు కంది బ్యాలు గోధుమపిండి ఇలా తొమ్మిది రకాల సరుకులు ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు టి వెంకటేశ్వరరావు ఎం రాజు, డి రంగస్వామి తదితరులు, పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రేపటి దేశ భవిషత్తు యువ నాయకులు రాహుల్ గాంధీ గారి 55వ జన్మదిన సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ గారికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలందరి తరుపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ మహిళా రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, మహిళా అధ్యక్షురాలు చింత విజయ, విజయ్ రాయ్, సేవాదళ్ అధ్యక్షులు శంకర్, నాయకులు రాజు గౌడ్, నర్సింగరావు, రాజు యాదవ్, అజయ్, సాయికృష్ణ, నాయకం భాస్కర్ , దయాకర్ చారి, బూడిద వెంకటేష్, గౌస్, సోమేష్ చారి, సరిత, అరుణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ కి ఘనమైన సత్కారం



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని అర్జునపట్ల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఎం .శ్రీనివాస్ నిరుపేద కుటుంబంలో జన్మించి,ఎన్నో కష్టాలను నష్టాలను అధిగమించి భారత సైన్యంలో సేవ చేయాలనే మక్కువతో,రెండు వేల ఎనిమిది,లో ఆర్మీ జవాన్ గా ఎంపికై మన దేశ సరిహద్దులో జమ్మూ కాశ్మీర్, అస్సాం, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్,వివిధ ప్రదేశాలలో సేవలందించాడు. ప్రస్తుతం మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో భారత సైనికుడిగా సేవలందిస్తున్నాడు . పూర్వ విద్యార్థి అయినటువంటి ఎం. శ్రీనివాసుని,పూర్వ ఉపాధ్యాయ బృందం మరియు పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వచ్చిన సందర్భంగా శ్రీనివాస్ కి ఘనమైన స్వాగతం పలుకుతూ అతనిని శాలువాతో సత్కరించడం జరిగింది.

# బుక్స్ పెన్నులు పంపిణీ

## చిటుకుల అనిల్ రెడ్డి



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట రూరల్ మండలం లోని పుల్లూరు గ్రామం లో గురువారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా చిటుకుల అనిల్ రెడ్డి సిద్దిపేట రూరల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వారి ఆధ్వర్యం లో ఎం పి ఎస్ స్కూల్ లో విద్యార్థులకు బుక్స్ %ం% పెన్నులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపి కృష్ణ , యువజన కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు వహాబ్ , రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గరిపల్లి రాములు,గుర్రం అంజి రెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అజ్మత్ ఎన్ ఎస్ యు ఐ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాషాద్ ,నరేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉప అధ్యక్షులు అజ్మత్ , సిద్దిపేట జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు బరెనీ అంజి రెడ్డి , బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి ,సేవాదళ్ మండల అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,దేవి రెడ్డి,గౌడుగు రవి,మల్లేష్ యాదవ్, హాజీ, తిరుపతి రెడ్డి, చెంది శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:-టి డబ్ల్యు జేఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ టి డబ్ల్యు జె ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ నియామకం. ఈ సందర్భంగా మధు కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడుతానని అలాగే జర్నలిస్టుల సమస్యలను టి డబ్ల్యు జె ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయంలో కూడా తమ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు

# ఘనంగా రాహుల్ పుట్టినరోజు వేడుకలు




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :కొండపాక మండలంలోని వెలికట్ట చౌరస్తాలో రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు మండల అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కేక్ కట్ చేసి రాహుల్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ గారికి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసరీ లింగారావు మాట్లాడుతూ. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ నిరంతరం దేశ అభివృద్ధి వైపు చూసే వ్యక్తి అని, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజలతో మాట్లాడి ప్రజల సమస్యలు తెలుసుకున్న నాయకుడని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, రాహుల్ గాంధీ గారి ఆశయాలను ఆలోచన విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళుతుందని, రాహుల్ గాంధీ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నామని, త్వరలోనే రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్ట పరశురాములు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కొమ్ము మల్లికార్జున మాదిగ, తాళ్లపల్లి అంజయ్య, పెరుగు తిరుపతి, పంజా చిరంజీవి,వడ్లకొండ రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబు, వైస్ ప్రెసిడెంట్ మెరుగు ప్రభాస్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేరాలపై లింగాల గ్రామ ప్రజలకు అవగాహన




పాములపాడు (మనప్రజాప్రతినిధి):-నంద్యాల జిల్లా ఎస్పీ- అధిరాజ్ సింగ్ రాణా(ఐపీఎస్) ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సి.ఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కె.సురేష్ బాబు ల ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో గ్రామసభ నిర్వహించి, రోడ్డు భద్రత నియమాలపై, నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజి నాయక్, రూలర్ సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై పంచసూత్రాలు అయిన హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం త్రాగి వాహనము నడపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఓవర్ లోడ్ ఆటోలలో ప్రయాణం చేయరాదని, తెలియజేయడం జరిగింది. మీరు నడుపు వాహనములకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, నడిపే వ్యక్తికి ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఈ నెలలో పోలిస్ కానిస్టేబుల్ మరియు డీఎస్సీ ఎగ్జామ్స్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా నాకు తెలిసినవారు ఉన్నారని, ఉద్యోగం ఇప్పిస్తానని చెబితే నమ్మి మోసపోవద్దని, అలా ఎవరైనా మిమ్మల్ని ప్రలోభాలకు గురిచేస్తే పోలీసులకు సమాచారం తెలియజేయాలని అన్నారు. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్స్, ఆప్స్, ఓటిపి ల గురించి, ఆన్లైన్ ట్రాన్సక్షన్స్, ఆన్లైన్ లో ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దని, అలాగే తెలిసినవారు ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామంటే కూడా నమ్మవద్దని, స్వయంకృషిని నమ్ముకోవాలని తెలియజేయడం జరిగింది .మహిళలపై జరిగే నేరాలు గురించి, బాల్య వివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది. దొంగతనాలు, చైన్ స్నాచింగ్లలు జరుగుతున్నాయి, కాబట్టి విలువైన ఆభరణములు, వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండవలెనని, ఒంటరిగా వెళ్లకూడదని,ప్రస్తుతం పొలంలో విత్తనాలు వేసే సమయం వచ్చిందని, రైతులు గట్ల దగ్గర, నీళ్లు ప్రవహించే కాలువల విషయంలో గోడవపడే అవకాశం ఉన్నదని, కావున గొడవపడకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. రైతులు పంట పొలాలకు మందులు కొట్టేటప్పుడు తప్పనిసరిగా నోటికి గుడ్డ కట్టుకోవాలని లేదా మాస్క్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేనట్లయితే ఆ మందు పిచికారి చేసేటప్పుడు గాలిపీల్చి అస్వస్థకు గురవుతారని, ఇటీవల కాలంలో కొన్ని కుటుంబ కలహాలతో, అప్పులు అని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని కనుక ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోకూడదని, మీకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.ఇటీవల కాలంలో పిల్లలు సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, తల్లిదండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, వారు ఎవరితో మాట్లాడుతున్నారో గమనించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు




పాములపాడు జూన్ 19 ( ప్రజా ప్రతినిధి ):- నంద్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్, నందికొట్క నియోజవర్గ ఇన్చార్జి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షాఅలి ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం, జూపాడుబంగ్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సుబ్బమ్మ, బీసీ సంఘం అధ్యక్షుడు జి.సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల నూతన ఉపాధ్యక్షుడు షేక్. మొహమ్మద్ రఫీ లతో కలిసి, భావి భారత ప్రధాని, లోక్సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ 55వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మహానేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ ను, కట్ చేసి, నాయకులు, ఒకరికి ఒకరు తినిపించుకొని సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాములపాడు మండల అధ్యక్షుడు సయ్యద్.షేక్షాఅలీ, మహిళ కాంగ్రెస్ నందికొట్కూరు నియోజవర్గం అధ్యక్షురాలు టీ.షాజహాన్ బేగం లు మాట్లాడుతూ భారతదేశ జన నాయకుడు రాజ్యాంగ పరిరక్షకుడు, భారతీయులందరూ కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని కోరుకునే మహానేత కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు ఎంపీ- రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ప్రజాసేవలో మరెన్నో విజయాలను సాధించాలని మనసారా ఆ దేవున్ని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మైమాకర్, అశ్రఫ్ అలీ, ప్రసాద్, తదితరులు పాల్గొనడం జరిగి




# వికలాంగులు,వృద్ధుల కోసం ప్రత్యేక శిబిరాలు



**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో వికలాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల**

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

నంద్యాల జూన్ 19 (మనప్రజాప్రతినిధి): - వికలాంగులు, వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు (ఎయిడ్స్ %డ% అప్లియన్స్ ), సాయపరికరాలు ( డివైస్) ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎ డి ఐ పీ పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలీమ్ కో) సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని అలీమ్ కో, ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ పేర్కొన్నారు.

# బడిబాటలో ఆటలు పోటీలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :వేసవి సెలవుల తర్వాత ఈనెల 12వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభం- కావున 19 వ తేదీన ముగింపు బడిబాట కార్యక్రమంగా జప్తి నాచారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం ఉన్నారు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు



## -జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా :గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి అని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని,రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంచాలని , ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలనీ అధికారులను ఆదేశించారు. నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పకడ్బందీగా జారీ చేయాలి ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందిఅన్నారు.జిల్లా వ్యాప్తంగా ముమ్మర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం రోజున సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుదని,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు జరిమనలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో సి.ఐ లు కృష్ణ,మొగిలి, శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లో టాస్క్‌ఫోర్స్ టీమ్ ఆకస్మిక తనిఖీలు..



మనప్రజాప్రతినిది/రాజన్నజిల్లా 19,జూన్ :ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో ముస్తాబాద్ మండలం లోని వివిధ విత్తనాలు, ఎరువులు పురుగుమందుల దుకాణాలని రాజన్నసిరిసిల్లజిల్లా ముస్తాబాద్ మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ముస్తాబాద్ మండల ఎస్ఐ గణేష్, తంగళపల్లి మండల వ్యవసాయ అధికారి సంజీవ్ ఆకస్మికంగా తనికి చేసారు.ఈ సందర్భంగా లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు తనిఖీ చేసారు మరియు సరిగ్గా నిర్వహించాలి అని హెచ్చరించారు.అదేవిదముగా డీలర్లు నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మకూడదు అని, రైతులకు ఉపయోగ పడేవి మాత్రమే అమ్మవలెను అని సూచించారు.రైతులు రశీదు లేకుండ ఎరువులు, విత్తనములు కొనకూడదు అని తెలియజేసారు మరియు ఎక్కడైనా అక్రమంగా ఎరువులు, విత్తనాలు నిల్వ చేసినా, విక్రయించినా తమ దృష్టికి తీసుకు రావాలి అని సూచించారు.

# పలు కాలనీలో పరిశీలించిన కమిషనర్ వసంత



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక //మేడ్చల్ జవహర్ నగర్ :జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా గురువారం జవహర్ నగర్ మునిసిపల్ పరిధిలో పలు కాలనీల యందు డ్రైనేజ్ శుభ్రం చేయుట మరియు స్ట్రీట్ వెండర్ జోన్ లను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎన్ వసంత , మునిసిపల్ టి పి ఎస్ స్రవంతి , జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప , వార్డు ఆఫీసర్స్, మెంఫా సి ఓ భార్గవి , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ సందీప్ మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన గోగుల సరిత




మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు గోగుల సరిత గారితో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన పథకం ద్వారా కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్ కుమార్, నాయకులు రాజు యాదవ్, సాయికృష్ణ, అజయ్, నాని తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ సమస్యల దరఖాస్తులు తీసుకున్న రెవెన్యూ సిబ్బంది






మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 19 జూన్ : ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో గురువారం రోజున ప్రజల వద్ద నుండి భూ సమస్యల దరఖాస్తులు 48 దాచారం గ్రామంలో 47 స్వీకరించామని తహసిల్దార్ ఫారుక్ తెలిపారు. మా దృష్టికి వచ్చిన భూ ధరఖాస్తులను త్వరలో పరిష్కారం చ ే ా ఎ ే ు తా వ ు ని తెలియజేశారు.ఉత్కం ఆగయ్య రైతు కు రెండు ఎకరాలలో కాస్తు ఉన్నప్పటికీ ఒక ఎకరం మూడు గంటలు మాత్రమే పట్టా ఉందని మిగతా భూమి పట్టలేదు అని రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నారు.మిగతా భూమి కాస్తులో ఉన్నప్పటికీ రైతుబంధు రావడంలేదని ఆందోళన చెందాడు.నా సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను రైతు కోరారు.ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ ఆర్ఐ శశి కుమార్,సంతోష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ లో పర్యటించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా ఐఏఎస్, గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పర్యవేక్షించడం జరిగింది. అహ్మద్ గూడ లోని 4వ వార్డులో ఉన్న గవర్నమెంట్ స్కూలు మరియు వీకర్ సెక్షన్ కాలనీ లో అంగన్వాడి స్కూల్ లో తనిఖీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి , డిఈఈ బాల మురళి ,డి.ఈ.ఈ భగవంత్ రావు ,చీర్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్ పాల్గొన్నారు



# సత్తుపల్లి మండలం లో
## అడిషనల్ కలెక్టర్ పర్యటన

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 19 :ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లో గురువారం రోజు సత్తుపల్లి నందు శ్రీయుత అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ సత్తుపల్లి మండలం లోని కిష్టారం లోని నర్సింగ్ కాలేజీను పర్యవేక్షించి అక్కడి వసతులను పై సమీక్షించినారు, అక్కడి నుండి రుద్రాక్ష పల్లి గ్రామపంచాయతీ నందు జరుగుతున్న గ్రామ సభలలో పాల్గొన్నారు. తిరుగు ప్రయాణం నందు యాతాల కుంట గ్రామం గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రము లోని



వసతులను పరిశీలించినారు. నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ ను త్వరగా పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. తాళ్లమడ గ్రామపంచాయతీలో పచ్చిరొట్ట పైర్లు సాగు విధానం, వరి నారుమళ్ళ పరిశీలన, కొబ్బరి, ఆయిల్ ఫామ్ పంటలలో అంతర పంటలుగా సాగు చేస్తున్న కోకో సాగు విధానాన్ని పరిశీలించారు.

# మూసి ఒడ్డు సింగారంలో నూతన కమిటీ ఎన్నిక

పాలకవీడు( మన ప్రజాప్రతినిధి దినపత్రిక):పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశం మేరకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముసిఒడ్డు సింగారంలో గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలకీడు మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్



ఇంజమూరి మల్లయ్య మాదిగ పాల్గొని కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాలకీడు మండల కో ఇన్చార్జ్ పోతుగంటి మధు మాదిగలు పాల్గొనగా ఎంవి సింగారం గ్రామ శాఖ అధ్యక్షునిగా నగర కంట్రీ శ్రీరాములు మాదిగ ఉపాధ్యక్షులుగా కోట సతీష్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా నగర కంటి కాశయ్య మాదిగ కార్యదర్శిగా ఆలంపల్లి ఆశీర్వాదం మాదిగ అధికార ప్రతినిధిగా రేవూరి విద్యాసాగర్ మాదిగలు ఎన్నిక కాగా 11 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన నిర్వహించడం జరిగింది

# బోనకల్లు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5%అమలు, హెచ్ ఆర్



ఎమ్ ఎస్,జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్ , పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:చేగుంట మండల్ రుక్మాపూర్ గ్రామానికి చెందిన నాగారపు శ్రీకాంత్( 26 ) తన అవసరం నిమిత్తము అప్పులు చేయగా అట్టి అప్పులు ఎలా తీర్చాలో అని రోజు మదనపడుతూ ఉండేవాడు, ఈరోజు ఉదయము తన వ్యవసాయ పొలం వద్ద కు వెళ్ళి మోటార్ కేబుల్ వైరుతో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయములో మృతుని తల్లి నాగారపు శివమ్మ ఫిర్యాదు మేరకుచేగుంట ఎస్ ఐ చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు
## హెూల్డ్ లో ఉంచడం సరికాదు

సూర్యాపేట( మనప్రజాప్రతినిది దినపత్రిక ) : –బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమును అమలు చేసే ప్రక్రియ ను జాప్యం చేయడం సరికాదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా నిరుద్యోగ యువతకు అండగా ఉంటామని వారిని నమ్మబలికి రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తులు చేసుకోమని జూన్ రెండవ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ మంజూరు పత్రాలు ఇస్తామని ప్రకటించారని అది నమ్మిన యువత రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల ఇరవై మూడు వేల మంది దరఖాస్తు చేసుకున్నారని కానీ ఏ ఒక్కరికి కూడా ఇంతవరకు మంజూరు పత్రాలుఇచ్చిన పాపాన పోలేదని ఆయన



అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ వచ్చి సుమారు 18 నెలలు కావస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకం ఇంతవరకు సంపూర్తిగా అమలు చేయలేదని రైతుల రుణమాఫీ మొదలుకొని రాజీవ్ యువ వికాసం వరకు అన్ని పథకాలు అసంపూర్తిగానే ఉన్నాయని ముఖ్యంగా రాజీవ్ యువ వికాసం పై యువత ఎన్నో ఆశలు పెట్టుకున్నారని రాజీవ్ యువ వికాసానికి వచ్చిన దరఖాస్తుల్లో సుమారు 6 లక్షల కు పైగా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి అని సంక్షేమ శాఖల అధికారులు చెబుతున్నారని, అయితే బీసీలకు సంబంధించి ఒక లక్ష యాభై వేల యూనిట్లు లక్ష్యం కాగా దరఖాస్తులు ఎనిమిది లక్షల పైగా వచ్చాయని అలాగా ఎస్సీలకు సంబంధించిన లక్ష్యం ఒక లక్ష 44 వేల యూనిట్ లు కాగా దరఖాస్తులు నాలుగు లక్షలకు పైగా వచ్చాయని అయితే ఒక లక్ష రూపాయల వరకు యూనిట్ ధర తగ్గించుకోవాలని ప్రభుత్వం సూచించినప్పటికీ స్పందన రాకపోవడంతో ఈ పథకాన్ని హెూల్డ్ లో ఉంచాలని జిల్లా కలెక్టర్లకు సర్కారు చెప్పినట్లు సమాచారం ఉన్నదని దీంతోఈ స్కీము అమలులో జాప్యం చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం పూన:పరిశీలన చేసి అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# ఘనంగా ప్రపంచ పఠన దినోత్సవం

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) నేరేడుచర్ల జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నందు ప్రపంచ పఠన దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులు తేలికగాచదవడాన్ని ప్రోత్సహిస్తూ పాఠశాల గ్రంథాలయ పుస్తకాలనుప్రదర్శించి పఠనాసక్తి కలిగేవిధంగా పుస్తకాలను




పరిచయంచేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడంలో ఆసక్తి పెంపొందించుకోవాలని మానసికోల్లాసానికి జ్ఞానసముపార్జనకు పుస్తక పఠనం అత్యంత ఆవశ్యకమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహరావు నాగమణి అఫ్రూమ్ భానుమతి జానయ్య వెంకటరెడ్డి బికోజి యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# గాంధీభవన్ లో
## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను గురువారం రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ ఆర్యవైశ్య





కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత లతో కలిసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీభవన్ ఇన్చార్జ్ సురేందర్, కొండపాక వాసి కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శులు సలేంద్ర ప్రతాప్ చందర్ యాదవ్, ఎండి ఫసుద్దీన్, వెంకటేష్, రాష్ట్ర సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్షనికి నిదర్శనం



- ఆరోగ్యశాఖ మంత్రి నియోజకవర్గంలో నాణ్యతలోపం
- ఏడాది గడవకుండానే రోడ్ కు మారమ్మ త్తులు

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రం నుంచి జరసంఘం మండలం కప్పాడు గ్రామం వరకు నిర్మించిన తారు రోడ్డు ఏడాది గడవకుండానే పాడవటం పై బిఎస్పి జిల్లా ఇంచార్జి మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సిహ్మా ఇలాకాలో సంబంధిత అధికారులు నాణ్యత ప్రమాణం పాటించకపోవడంపై బీఎస్పీ ఇంచార్జి మోహన్ ఎద్దేవా చేశారు.. పాడైన రోడ్డు ను, ప్యాచ్ వేసేందుకు చేపట్టిన పనులను గురువారం అయన పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అధికారులు రోడ్డు నిర్మాణ సమయం లో నిర్లక్షంగా వ్యవహరించడం వల్లనే మూన్నాలకే రోడ్డు పై తారు లేచిపోయి గుంతల మాయంగా మారిపోయిందని, దీంతో ప్రయాణికుల, వాహన దారుల కష్టాలు పునరావృతం అయ్యయన్నారు. రోడ్ లు, భావనలు నిర్మాణ క్రమంలోనే సంబంధిత ఇంజనీర్ లు తగిన విధులు నిబద్దతతో నిర్వహిస్తే ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. ఇప్పటికైనా అధికారులు, తారు, సీసీ రోడ్డు లు, భవనాలను ఎస్టిమేషన్ లకు తగ్గట్లు నిర్మించి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. రోడ్ లు, భవనాల నిర్మాణం లో మరోసారి నిర్లక్ష్యం వహిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులకు పిర్యాదు చేసి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరానున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల క్రితం వర్షంలో చెర్ల రాయిపల్లి లోని వంతెన నిర్మాణాన్ని కొనసాగించిన అంశం, పలు గ్రామాల్లో నాసిరకం ఇసుకతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. నిబంధనల మేరకు అధికారులు నడుచుకోకపోతే ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు

# విద్యార్థులకు త్వరితగతిన ధ్రువపత్రాలు అందజేయాలి



మనప్రజాప్రతినిధి//న్యాల్‌కల్: జూన్ 19, 2025 - 26 విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అర్హులైన ప్రతి ఒక్కరి విద్యార్థిని విద్యార్థినీలకు అవసరమైన ధ్రువపత్రాలను త్వరితగతిన అందజేయాలని జిల్లా, మండల జాతీయ మానవ హక్కుల సంగం శ్రేణులు విజ్ఞప్తి చేశారు. గురువారం న్యాల్ కల్ లోని తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా తాసిల్దారుగా విధుల్లో చేరిన ప్రభులుకు జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.వీరేందర్, జాతీయ మాన హక్కుల మండల చైర్మన్ బి. రాజనర్సింహులు, రంగారెడ్డి జిల్లా చైర్మన్ బీ. కరుణాకర్, రాయికోడ్ మండల చైర్మన్ హెచ్. సంతోష్ కుమార్ లు తహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థునులకు పై చదువులకు అవసరమగు కుల, ఆదాయం, నివాసం, పుట్టిన తేదీ, తదితర ధ్రువపత్రాలను త్వరితగతిన అందజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల పలు భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎంతో సారవంతమైన పట్ట భూములు పరిశ్రమలకు తరలి వెళ్లకుండా అర్హులైన రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం నూతన తహసిల్దార్ కు మానవ హక్కుల సంఘం ప్రతినిధులు పూలమాల శాలువా తో సన్మానం చేయడం జరిగింది

# మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు



(మనప్రజాప్రతినిధి) జూన్ 19 మెదక్ జిల్లా ప్రతినిధి: నర్సాపూర్ పట్టణంలో 6వ,7వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణానలకు భూమి పూజ చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి,మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,నర్సాపూర్ చైర్మెన్ రాజు యాదవ్, శివ్వంపేట్ %రూజూ% చైర్మెన్ వెంకటరామిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రషిద్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్,మహిళ నాయకురాలు వినోద, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, నర్సింలు సుధీర్ కుమార్ గౌడ్,సాగర్, అశోక్, మల్లేష్ యాదవ్, నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొనారు.

# సైబర్ నేరాలపై వాల్ పోస్టర్ల ద్వారా అవగాహన



మన ప్రజా పతినిధి మెదక్ /నర్సాపూర్ :సైబర్ నేరాల పై అవగాహన పెంచుకోవాలి, జాగ్రత్తగా ఉండాలి బిసిఐ జాన్ రెడ్డి సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్ది ఏదో ఒకచోట సైబర్ కేసులకు పెరుగుతున్నాయి సైబర్ నేరాల విషయాలు పత్రికల ,సామాజిక మాధ్యమాలు ద్వారా చూసిన ఏదో ఒకచోట సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడుతున్నారు. ఈసందర్భంగా సిఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ. నేటి ప్రపంచం లో చరవాణి చేతిలో లేకుండా నేటి యువతి యువకులు ప్రజలు ఉండలేని పరిస్థితి అన్నారు. దానిని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్ల ఫోన్లు చేసి చరవాణి లో లింకులు పంపించి ప్రజలను మభ్యపెట్టి ఓ టీ పీ వచ్చిందని అకౌంట్లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారు .ప్రభుత్వాలు పోలీసులు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అయినా సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయి ఏ విధంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయో ఆ విషయాలను మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భాగంగా నర్సాపూర్ సి ఐ జాన్ రెడ్డి, ఎస్సై బి. లింగం తన సిబ్బందితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ,బస్టాండ్ హాస్పిటల్ , రద్దీ ప్రదేశాలలో పోలీసులు వాల్ పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



(మన ప్రజా ప్రతినిధి )జూన్ 19 మెదక్ జిల్లా ప్రతినిధి :మెదక్ నియోజకవర్గ పరిధిలోని పాపన్నపేట్ మండలం గాంధారిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విశ్వాస రెడ్డి గారి తండ్రి గారి అకాల మరణం వార్త స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి వారిని వారి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది .కార్యక్రమంలో పి.వెంకట్రామిరెడ్డి,విఠ్ఠల్ రెడ్డి, నరేందర్ రెడ్డి,పి.దుర్గ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,రామచందర్ రెడ్డి ,గురువారెడ్డి,మధుసూదన్ రెడ్డి,కిష్ట రెడ్డి,చంద్ర శేఖర్, హైమద్, నర్సింలు,ఏసుదాసు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతల కృపతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండాలి



మనప్రజాప్రతినిధి //మెదక్ జిల్లా:పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల లో పాల్గొన్న పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందుకూరి శ్రీహరి గ్రామ దేవతల కృపతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండాలి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరినీ ఘనంగా శాలువతో సన్మానించిన మాజీ సర్పంచ్ చీకోటి పోచయ్య మాజీ వార్డ్ మెంర్ చికోటి సరిత రమేష్ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు (మన ప్రజా ప్రతినిధి )జూన్ 19 మెదక్ జిల్లా ప్రతినిధి శంకరంపేట్ మండలం గజగట్లపల్లిలో గురువారం నాడు గ్రామంలో నిర్వహించిన పోచమ్మ తల్లి గ్రామ దేవతల ఉత్సవాల్లో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి మాట్లాడుతూ పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలందరూ ఆనందంగా ఉండాలినీ పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలు అందరూ సుఖంగా సుభిష్టంగా సుఖ శాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో అమ్మవారి కృప తో పోచమ్మ తల్లి దేవతల కరుణ కటాక్షలతో బాగా వర్షాలు సమృద్ధిగా కురిసి బాగా పంటలు బాగా పండాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి శ్రీహరి మాట్లాడారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ పిఎ సి ఎస్ చైర్మన్ ను కందుకూరి శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ చీకోటి పోచయ్య మాజీ వార్డ్ మెంబర్ చీకోటి సరిత రమేష్ చీకోటి పోచయ్య మాజీ వార్డ్ మెంబర్ ధర్పల్లి రాములు చీకోటి దుర్గయ్య చీకోటి పోచయ్య చికోటి రాములు చికోటి పెద్దింటి రాములు చికోటి పెద్దింటి పెంటయ్య చికోటి పెద్ద రమేష్ చికోటి బాబు చికోటి పెద్ద ఎల్లం చికోటి మహేష్ చీకోటి శంకర్ చికోటి కిష్టయ్య చికోటి పెద్దింటి నర్సింలు చికోటి అశోక్ చికోటి ఎల్లం చికోటి గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు